క్లుప్తంగా

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

త్రిపురాంతకం: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మండలంలోని లేళ్లపల్లిలో శనివారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ సీపీ కన్వీనర్ ఎస్. పోలిరెడ్డి తెలిపారు. రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పాల్గొంటారని తెలిపారు. మండలంలోని లేళ్లపల్లిలో సాయంత్రం 3 గంటలకు గడపగడపకు మన ప్రభుత్వం జరుగుతుందన్నారు. పార్టీ అనుబంధ సంస్థల నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామస్తులు పాల్గొనాలని పోలిరెడ్డి కోరారు. నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం ప్రారంభించనున్నారు.

రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి

గిద్దలూరు రూరల్: రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని వ్యవసాయ సహాయ సంచాలకులు డి.బాలాజీనాయక్ అన్నారు. జిల్లా వనరుల కేంద్రం ఒంగోలు ఆధ్వర్యంలో మండలంలోని ఓబులాపురం, క్రిష్ణంశెట్టిపల్లె గ్రామాల్లో ఖరీఫ్ పంటల్లో మేలైన యాజమాన్య పద్ధతులపై రైతులకు శుక్రవారం ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విత్తనశుద్ధి, సేంద్రియ ఎరువుల వాడకం, భూసార పరీక్షలకు ఆధారంగా ఎరువుల వాడకం, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించడం వంటి అంశాలపై రైతులు పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. ఏఓలు విజయభాస్కర్‌రెడ్డి, శేషమ్మ, ఉద్యానవనశాఖాధికారి విష్ణుప్రియ, వెలుగు శాఖ సీసీ కల్పన, రైతు భరోసా కేంద్రాల ఫాతిమా, సుబ్బారావు, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

అక్రమ ఫీజులు అరికట్టాలి

గిద్దలూరు రూరల్: పట్టణంలోని డిగ్రీ కాలేజీలు విద్యార్థుల వద్ద వసూలు చేస్తున్న అక్రమ ఫీజులను అరికట్టాలని కోరుతూ శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ సుబ్బారావుకు ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. విద్యార్థులకు భారంగా మారిన అక్రమ ఫీజులను వెంటనే నివారించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు జీవన్‌కుమార్, లక్ష్మీకాంత్, నారాయణ, రియాజ్ కోరారు.

ఇద్దరు వీఆర్వోల నియామకం

బేస్తవారిపేట: మండలంలోని మోక్షగుండానికి శివారెడ్డి, బేస్తవారిపేటకు నాగేశ్వరరావులు వీఆర్వోలుగా బాధ్యతలు చేపట్టారు. చీమకుర్తి మండలం చిన్నరావిపాడు వీఆర్వో శివారెడ్డి, తర్లుపాడు మండలం చెన్నారెడ్డిపల్లె వీఆర్వో నాగేశ్వరరావు బదిలీపై బేస్తవారిపేట మండలానికి వచ్చారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

బేస్తవారిపేట: స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాకు శనివారం ఉదయం 9 గంటల నుంచి 12 వరకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్‌శాఖ ఏఈ సన్యాసిరావు తెలిపారు. బేస్తవారిపేట, మోక్షగుండం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు

తర్లుపాడు: మండలంలోని 11 ఆర్బీకేల పరిధిలో 135 టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నట్లు ఎంపీపీ భూలక్ష్మి తెలిపారు. శుక్రవారం స్థానిక ఏఓ కార్యాలయంలో వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ఆమె మాట్లాడారు. విత్తనాలు, ఎరువులు అవసరమైన రైతులు ఆర్బీకేల్లో సంప్రదించాలని సూచించారు. సమావేశంలో ఏఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు వి.వెంకటేశ్వర్లు, ఆర్బీకే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కౌలు రైతు కార్డులతో ప్రయోజనం

ముండ్లమూరు: భూమిని కౌలుకు తీసుకున్న రైతులు భూ యజమానుల నుంచి కౌలు హక్కు పత్రాలు పొందాలని ఏఓ ఎండీ ఫరూక్ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం వ్యవసాయ సలహా మండలి సమావేశం చైర్మన్ మారం శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. కౌలు కార్డులు పొందిన రైతులకు మాత్రమే ప్రభుత్వ రాయితీలు, పథకాలు వర్తిస్తాయని స్పష్టం చేశారు. పండ్ల తోటల పెంపకానికి 40 శాతం సబ్సిడీ ఇస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో జలవనరుల శాఖ ఏఈఈ ప్రసాద్, పశుసంవర్ధకశాఖ అధికారి కోటిలింగం, రైతులు పాల్గొన్నారు.

బెదిరింపులపై వీఆర్వో ఫిర్యాదు

ముండ్లమూరు: మండలంలోని పసుపుగల్లు గ్రామానికి చెందిన కానాల అంజిరెడ్డి తనను బెదిరించినట్లు వీఆర్వో వై.సుశీలారాణి శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంజిరెడ్డి వ్యవసాయ శాఖ సిబ్బంది స్పందనలో ఫిర్యాదు చేయగా పొరపాటున రెవెన్యూ అర్జీగా ఆన్‌లైన్‌లో నమోదు కావడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆయన ఇంటికి వెళ్లి ఫొటో దిగానని ఫిర్యాదులో పేర్కొన్నారు. తన ఇంటికి ఎందుకొచ్చారంటూ అంజిరెడ్డి దురుసుగా ప్రవర్తించారని, ఆయన నుంచి రక్షణ కల్పించాలని పోలీసులను కోరింది.

విద్యార్థులకు ఆటవస్తువులు పంపిణీ

తర్లుపాడు: స్థానిక భవిత పాఠశాల మానసిక దివ్యాంగ విద్యార్థులకు వనిత క్లబ్ ఆధ్వర్యంలో అక్షరాలు, పదాలు, బొమ్మలు, పజిల్స్, గమ్‌స్టిక్స్‌తో కూడిన కిట్లను అధ్యక్షురాలు రంగ రత్నమ్మ అందించారు. ఏపీఎం పిచ్చయ్య ఉన్నారు.

వలంటీర్లకు వందనం

సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించి దరఖాస్తు చేయించడం, ఆపద సమయాల్లో అండగా నిలవడం, ఒకటో తేదీ తెల్లవారుజామునే అవ్వాతాతల తలుపుతట్టి పింఛను డబ్బు చేతికందించి వారి ఆశీస్సులు పొందడం.. ఇదీ వలంటీర్ల పని. వాస్తవానికి వలంటీర్లు చేస్తున్నది పనికాదు సమాజసేవ. కేవలం రూ.5 వేల గౌరవ వేతనం తీసుకుంటున్న వలంటీర్లు కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలు సైతం లెక్క చేయకుండా ప్రజలకు అండగా నిలిచి మన్ననలు పొందారు.

ఆస్పత్రికి వచ్చి పింఛన్ ఇచ్చింది

ఈ ఏడాది జనవరి నెలలో ప్రమాదవశాత్తు కిందపడి నా కాలు విరిగింది. చికిత్స నిమిత్తం నర్సరావుపేటలోని హాస్పిటల్‌లో చేరా. నా పరిస్థితి తెలిసిన మా వలంటీరు బిందు భార్గవి ఆస్పత్రికి వచ్చి పింఛను డబ్బు అందించింది. ఆడబిడ్డ అయినప్పటికీ వ్యయప్రయాసలకోర్చి అంత దూరం వచ్చి నా యోగక్షేమాలు తెలుసుకుంది. అంతేకాకుండా కులం, ఇన్‌కం సర్టిఫికెట్లు ఇప్పించి వైఎస్సార్ చేయూత పథకం డబ్బులు వచ్చేలా సహాయం చేసింది. నాలాంటి చదువులేనోళ్లకు వలంటీర్లు దగ్గరుండి అన్నివిధాలా సాయం చేస్తున్నారు. వలంటీరు వ్యవస్థను ఏర్పాటు చేసిన సీఎం జగన్‌కు కృతజ్ఞతలు. – బొప్పరాజు లింగమ్మ, తర్లుపాడు


నర్సరావుపేటలో పింఛన్ అందిస్తున్న వలంటీర్ బిందు భార్గవి

సేవ చేసేందుకు మేము..

కొనకనమిట్ల: 2020 మార్చి నెలలో కొనకనమిట్ల మండలం గొట్లగట్టు గ్రామంలో మేత కోసం పొలాలకు వెళ్లిన గేదె ఒకటి దాహం తీర్చుకోవడానికి సాగర్ పైప్ లైన్ వాల్వ్ దగ్గరకు వెళ్లింది. గేదె నీరు తాగుతూ ప్రమాదవశాత్తు వాల్వ్‌లో పడిపోయింది. విషయాన్ని తెలుసుకున్న గొట్లగట్టు గ్రామ వలంటీర్లు కొందరు సంఘటనా స్థలానికి హుటాహుటిన వెళ్లి గేదెను తాడు, కర్రల సాయంతో బయటకు తీశారు. సకాలంలో స్పందించి గేదెను కాపాడిన వలంటీర్లు సుబ్బారెడ్డి, కన్నయ్య, లక్ష్మణ, ఆర్.శ్రీను, యేబురాజ్, ఆర్.నరసయ్య, ఎం.శ్రీనుకు గేదె యజమాని కాశయ్య కృతజ్ఞతలు తెలిపారు.


తాడు సాయంతో గేదెను బయటకు తీస్తున్న వలంటీర్లు (ఫైల్)

సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష


తలమళ్లలో సర్టిఫికెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, అధికారులు


త్రిపురాంతకం: సర్టిఫికెట్లు అందిస్తున్న సబ్ కలెక్టర్ సేతు మాధవన్, ఎంపీపీ


కొమరోలు: ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న ఎంపీపీ అమూల్య


పూరిమెట్లలో సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంపీపీ సునీతాబ్రహ్మరెడ్డి, ఎంపీడీఓ కుసుమకుమారి


పెద్దారవీడు: ధ్రువీకరణ పత్రం అందిస్తున్న డ్వామా పీడీ శీనారెడ్డి

పెద్దారవీడు: ప్రజలకు సత్వర సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తోందని డ్వామా పీడీ శీనారెడ్డి అన్నారు. మండలంలో బోయిదగుంపుల సచివాలయంలో సర్పంచ్ బలుసుపాటి లూథియా అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఉచితంగా ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. తహసీల్దార్ ఎంవీ కృష్ణారెడ్డి, ఎంపీడీఓ ఎం.నాసరురెడ్డి, డీటీ సీహెచ్ రాజేష్, ఈఓఆర్డీ బాలకోటయ్య, ఎంపీటీసీ ఏర్వ వెంకట నారాయణరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు బలుసుపాటి నాగరాజు పాల్గొన్నారు.

బేస్తవారిపేట: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగనన్న సురక్ష పథకంతో పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కారమవుతాయని తహసీల్దార్ డీవీబీ వరకుమార్, ఎంపీడీఓ ఎస్.చెన్నకేశవరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పూసలపాడు, పెద్ద ఓబినేనిపల్లెలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు అవసరమైన 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. జేసీఎస్ మండల కన్వీనర్ టీవీఎస్‌పీ శర్మ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బొల్లా బాలిరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కారం అవుతున్నాయని తహసీల్దార్ డి.సీతారామయ్య అన్నారు. మండలంలోని సంజీవరాయుడుపేటలో నిర్వహించిన జగనన్న సురక్ష పథకం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎంపీడీఓ హేమలత ఆధ్వర్యంలో తంబళ్లపల్లెలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. అర్హులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఎంపీపీ కడప లక్ష్మి, జెడ్పీటీసీ బుడతా మధుసూదన్‌రావు, మండల ప్రత్యేకాధికారి విష్ణువర్ధన్, సర్పంచి ఓబులమ్మ పాల్గొన్నారు.

త్రిపురాంతకం: జగనన్న సురక్ష ద్వారా గ్రామంలోనే అవసరమైన సర్టిఫికెట్లు అందిస్తున్నట్లు సబ్ కలెక్టర్ సేతు మాధవన్ పేర్కొన్నారు. మండలం ముడివేములలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కార్యాలయాలకు వెళ్లకుండానే గ్రామానికి అధికారులంతా వచ్చి 11 రకాల సర్టిఫికెట్లు అందించనున్నట్లు పేర్కొన్నారు. దీనిని అంతా సద్వినియోగం చేసుకోవాలని సేతు మాధవన్ సూచించారు. ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, సర్పంచ్ రాధాకృష్ణమూర్తి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆర్.సుశీల వెంకట పిచ్చయ్య, ప్రత్యేకాధికారి చెన్నయ్య, ఎంపీడీఓ సాంబశివరావు, ఈఓఆర్డీ మురళీమోహన్, ఆర్ఐ హరి పాల్గొన్నారు.

అర్ధవీడు(కంభం): జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులు సంక్షేమ పథకాలు, సర్టిఫికెట్లు పొందగలుగుతున్నారని జెడ్పీటీసీ సభ్యురాలు చెన్ను విజయ అన్నారు. మండలంలోని కాకర్లలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఎంపీపీ మేడూరి వెంకట్రావు, ఎంపీడీఓ జగదీష్, జేసీఎస్ కన్వీనర్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

కొమరోలు: మండలంలోని రాజుపాలెం, ఇడమకల్లు గ్రామ సచివాలయాల్లో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపీపీ కామూరి అమూల్య, జెడ్పీటీసీ సారె వెంకట నాయుడు పాల్గొన్నారు. లబ్ధిదారులకు జగనన్న సురక్ష కార్యక్రమంలో మంజూరైన ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. సర్పంచ్‌లు నాగరత్నమ్మ, రమణరెడ్డి, ఎంపీటీసీలు కామూరి శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసకుమార్, తహసీల్దార్ రమాదేవి, ఈవోఆర్డీ రాధాకృష్ణమూర్తి పాల్గొన్నారు.

కంభం: మండలంలోని జంగంగుంట్ల, చిన్నకంభం గ్రామంలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ సయ్యద్ మస్తాన్ వలి మాట్లాడుతూ.. ప్రజలు, విద్యార్థులు, నిరుద్యోగులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. డిప్యూటీ తహసీల్దార్ స్వాతి, సర్పంచ్ రసూల్, వైస్ ఎంపీపీ హసీనా, కార్యదర్శి సుధాకర్ పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: మండలంలోని కొలుకుల, గంజివారిపల్లె సచివాలయాల పరిధిలో శుక్రవారం ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో అధికారులు 1377 సర్వీసులు పరిష్కరించారు. కొలుకులలో 553 సర్వీసులు, గంజివారిపల్లెలో 824 సర్వీసులకు సంబంధించి లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ కె.రవీంద్రరెడ్డి, ఎంపీడీవో వైవీ నాగేశ్వరప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ విజయభాస్కర్, ఈవోపీఆర్డీ ఈదుల రాజశేఖరరెడ్డి, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, సర్పంచ్‌లు వేల్పుల రాజయ్య, డి.సుబ్బారెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వై.వెంకటేశ్వరరెడ్డి, నియోజకవర్గ అధికారప్రతినిధి ఎస్.వెంకటరెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పి.రాములు నాయక్ పాల్గొన్నారు.

పొదిలి రూరల్: ప్రజా సమస్యలు పరిష్కరించే మహోన్నత కార్యక్రమం జగనన్న సురక్ష అని మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పొదిలి మండలం తలమళ్ల సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీకృష్ణ, సర్పంచ్ టి.సుబ్బమ్మ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి కేపీ రమణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ వ్యవసాయ సలహా మండలి సభ్యుడు కొండ్రగుంట సుబ్బారావు, జేసీఎస్ కన్వీనర్ పేరం సుభాష్‌చంద్రబోస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురం టౌన్: ప్రజలు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్ సూచించారు. శుక్రవారం 13వ సచివాలయం పరిధిలోని 22, 23 వార్డుల్లో మున్సిపల్ చైర్మన్, 14వ సచివాలయం పరిధిలోని పాండురంగ స్వామి గుడి వద్ద కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాసులు, ఏఎంసీ చైర్మన్ గొలమారు శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు రామలక్ష్మమ్మ, దూదేకుల ప్రసాదు, వార్డు అధ్యక్షులు డీవీఆర్, బుశ్శెట్టి నాగేశ్వరరావు, జేసీఎస్ పట్టణ కన్వీనర్ రవిచంద్ర, సెరీకల్చర్ ఏడీ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని గోగులదిన్నెలో ఎంపీపీ పోరెడ్డి అరుణాచెంచిరెడ్డి పాల్గొని సర్టిఫికెట్లు అందజేశారు. ఈఓఆర్డీ మోహన్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పొదిలి: స్థానిక ఐదో సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. పలువురు అర్జీదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. నగర పంచాయతీ కమిషనర్ డానియేల్ జోసెఫ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మారుతీరావు, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ నూర్జహాన్ బేగం, జేసీఎస్ కన్వీనర్ జి.చెన్నారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ షేక్ జిలానీ, ముల్లా జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

కొనకనమిట్ల: మండలంలోని చింతగుంట, సిద్ధవరం గ్రామల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించి సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, ఎంపీడీఓ శ్రీనివాసమూర్తి, తహసీల్దార్ ప్రసాద్, ఈఓపీఆర్డీ జనార్దన్, సర్పంచ్‌లు మరియమ్మ, ఉండేల ప్రసాద్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ సూరవరపు పెద వెంకటరెడ్డి, ఎంపీటీసీ మీరావళి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దర్శి: దర్శి పట్టణంలోని నాలుగో సచివాలయంలో, దేవవరం, తూర్పు చౌటపాలెం గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించి సర్టిఫికెట్లు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ఏఎంసీ మాజీ చైర్మన్ చైర్మన్ వైవీ సుబ్బయ్య, నగర పంచాయతీ కమిషనర్ మహేశ్వరరావు, తహసీల్దార్ వెంకటేశ్వరరావు, డీటీ రవికుమార్, ఈఓఆర్డీ శోభన్‌బాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ముండ్లమూరు: మండలంలోని పూరిమెట్ల, ముండ్లమూరు సచావాలయాల వద్ద శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ సుంకర సునీతాబ్రహ్మారెడ్డి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో సచివాలయాల మండల కన్వీనర్ మేడికొండ జయంతి, తహసీల్దార్ నయీంఅహ్మద్, ఎంపీడీఓ కుసుమకుమారి, ఈఓఆర్డీ రాజశేఖరరెడ్డి, డీటీ పుల్లారెడ్డి, సర్పంచ్ రామాంజి పాల్గొన్నారు.

తాళ్లూరు(ముండ్లమూరు): మండలంలోని తురకపాలెం, నాగంబొట్లపాలెం గ్రామాల్లో శుక్రవారం జగనన్న సురక్ష గ్రామ సభలు నిర్వహించారు. పలు రకాల ధ్రువీకరణ పత్రాలను అర్జీదారులకు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ కేవీ ప్రసాద్, ఈఓఆర్డీ కేజీఎస్ రాజు, డీటీ ఇమ్మానుయేలు, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

దొనకొండ: మండలంలోని చందవరం, ఆరవల్లిపాడు గ్రామాల్లో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. చందవరంలో 875 మందికి, ఆరవల్లిపాడులో 947 మందికి సర్టిఫికెట్లు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ ఉషామురళీ, తహసీల్దార్ సువర్ణ, ఎంపీడీఓ వసంతరావునాయక్, డీటీ శ్రీనివాసరావు, సర్పంచ్‌లు బాపనపల్లి మంగమ్మ, వజ్రగిరి రాణి సాలోమన్, సచివాలయాల మండల కన్వీనర్ గుంటు పోలయ్య, ఈఓఆర్డీ ఎస్.డేవిడ్, ఎంపీటీసీ బండారు రాజు, కార్యదర్శులు నాగార్జున్, శేషమ్మ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కురిచేడు: మండలంలోని పడమర వీరాయపాలెంలో సర్పంచ్ బొరిగర్ల శివలక్ష్మి అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో 420 మందికి సర్టిఫికెట్లు అందజేశారు. జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి మాట్లాడుతూ.. గడిచిన 15 రోజుల్లో 5054 దరఖాస్తులు రాగా 4507 మందికి సర్టిఫికెట్లు అందజేసినట్లు తెలిపారు. పడమర వీరాయపాలెంలో రోడ్ల నిర్మాణానికి జెడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ రూ.10 లక్షల నిధులు మంజూరు చేశారని పేర్కొన్నారు. ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ, జేసీఎస్ కన్వీనర్ మేరువ సుబ్బారెడ్డి, ఎంపీటీసీ నాసరమ్మ, తహసీల్దార్ జ్వాలా నరసింహారావు, సచివాలయాల కన్వీనర్లు మేకల రాంబాబు, ఊట్ల వెంకటేశ్వర్లు, పోకూరి సుబ్బారావు, బొరిగర్ల గోవిందు, ఊట్లపోలయ్య పాల్గొన్నారు.

అర్బన్ కాలనీ అభివృద్ధికి కృషి

● ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు

కంభం: గిద్దలూరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలతో పాటు అర్బన్ కాలనీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన కంభం–4 సచివాలయం పరిధిలోని అర్బన్ కాలనీలో పర్యటించారు. స్థానిక కందులాపురం కూడలి నుంచి జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అర్బన్ కాలనీలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ సీపీ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. మైనారిటీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. కాలనీలోని గడప గడపకు వెళ్లిన ఎమ్మెల్యే వారికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్బన్ కాలనీలో ఇప్పటికే సుమారు రూ.3 కోట్ల నిధులతో కొన్ని ప్రాంతాల్లో సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మించామన్నారు. ఉర్దూ స్కూల్‌ను సందర్శించిన ఎమ్మెల్యే విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. కార్యక్రమంలో సర్పంచ్ పల్నాటి బోడయ్య, ఉప సర్పంచ్ సయ్యద్ ఖాసిం, జెడ్పీటీసీ సభ్యురాలు కొత్తపల్లి జ్యోతి, మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డిష్ మున్నా, ఏఎంసీ మాజీ చైర్మన్ నెమలిదిన్నె చెన్నారెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్, ఎంపీటీసీలు రఫీ, ఆనంద్, నాగరాజు, రామ్మూర్తి, కందులాపురం సర్పంచ్ బత్తుల తిరుపాలమ్మ (రజని), హజరత్ గూడెం సర్పంచ్ మహబూబ్ పీరా, నాయకులు కొత్తపల్లి శ్రీను, సబ్బసాని సాంబశివారెడ్డి, డాక్టర్ సద్దాం, ఆరీఫ్, వినోద్ పాల్గొన్నారు.


అర్బన్ కాలనీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే అన్నా

సంక్షేమ పథకాల్లో పారదర్శకతకు పెద్దపీట

● ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

పొదిలి రూరల్: సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు పెద్దపీట వేసి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశానికే ఆదర్శంగా నిలిచారని మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి కొనియాడారు. పొదిలి మండలంలోని మల్లవరం సచివాలయం పరిధిలోని అక్కచెరువు గ్రామంలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరించారు. ప్రజా సమస్యలు నోట్ చేసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. తొలుత ఎమ్మెల్యేకు సర్పంచ్ చేరెడ్డినాగలక్ష్మి, చేరెడ్డి సుబ్బారెడ్డి, గొంటు ఏడుకొండలురెడ్డి గజమాలతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీకృష్ణ, ఈఓఆర్డీ రాజశేఖర్, ఏఓ జైన్‌లాబ్దిన్, పీఆర్ ఏఈ మస్తాన్‌వలి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కసిరెడ్డి రమణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ గుజ్జుల రమణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ గొలమారి చెన్నారెడ్డి, ఉడుముల గురువారెడ్డి, ఫిరోజ్, ముల్లాజాకీర్ పాల్గొన్నారు.


అక్కచెరువులో లబ్ధిదారులకు బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

వైఎస్సార్ స్ఫూర్తితో ప్రజా దర్బార్

మార్కాపురం: దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ సమస్యల పరిష్కారం కోసం చూపిన చొరవను స్ఫూర్తిగా తీసుకుని మార్కాపురం నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే వారంలో 3 రోజుల పాటు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి చెప్పారు. శుక్రవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి మార్కాపురం పట్టణం, రూరల్, తర్లుపాడు, కొనకనమిట్ల, పొదిలి మండలాల నుంచి పలువురు హాజరై తమ సమస్యలపై వినతిపత్రాలు ఇచ్చారు. ఆయా శాఖల అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి రవిచంద్ర, పార్టీ నాయకులు ఉత్తమ్‌కుమార్, బూదాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యానశాఖాధికారిగా విష్ణుప్రియ

గిద్దలూరు రూరల్: గిద్దలూరు, రాచర్ల, కొమరోలు మండలాలకు ఉద్యానశాఖాధికారిగా పి.విష్ణుప్రియ శుక్రవారం పూర్తి బాధ్యతలు తీసుకున్నారు. ఇప్పటి వరకు గిద్దలూరు, రాచర్ల, కొమరోలు మండలాలకు ఉద్యానశాఖాధికారిగా శ్వేత విధులు నిర్వర్తించారు. అమె స్థానంలో నెల్లూరు జిల్లా సంగం మండలం సిద్ధపురం గ్రామానికి చెందిన విష్ణుప్రియ నియమితులయ్యారు. ఈమె ఇప్పటి వరకు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్‌గా పని చేశారు. ఆమె మాట్లాడుతూ ఎల్లప్పుడూ రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ఎంపీడీఓ అక్రమాలపై ప్రజాప్రతినిధుల నిరసన


తాళ్లూరులో నిరసన తెలుపుతున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, ప్రజాప్రతినిధులు

తాళ్లూరు(ముండ్లమూరు): తాళ్లూరు ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా పనిచేస్తున్న వై.శ్రీనివాసరావు అక్రమాలకు పాల్పడుతూ ప్రజాప్రతినిధులను ఇబ్బంది పెడుతున్నారని ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి ఆరోపించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం ప్రజాప్రతినిధులు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాలుగు నెలల క్రితం ఇన్‌చార్జ్ ఎంపీడీఓ బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావు ప్రజాప్రతినిధులకు కనీస గౌరవం ఇవ్వకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్నారు. అవినీతికి పాల్పడుతూ తమను వేధిస్తున్నాడని ఆరోపించారు. వలంటీర్లను సైతం ఇబ్బంది పెట్టి వారికి సకాలంలో వేతనం రాకుండా చేశారన్నారు. వెంటనే ఆయనను తొలగించి మరొకరిని నియమించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో వైస్ ఎంపీపీ మంచాల ప్రియాంకనాగార్జునరెడ్డి, కోఆప్షన్ సభ్యులు కరిముల్లా, సొసైటీ అధ్యక్షులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

ఉద్యాన పంటల సాగుతో లాభాలు

పెద్దారవీడు: ఉద్యాన పంటల సాగుతో రైతులు లాభాలు సాధించవచ్చని డ్వామా పీడీ శీనారెడ్డి అన్నారు. మండలంలో తోకపల్లిలో ఉపాధి హామీ పథకం ద్వారా సాగు చేసిన బత్తాయి పంటను అధికారులతో కలిసి ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ సాధారణ పంటల కన్నా ఉద్యాన పంటల సాగు లాభాలు ఎక్కువగా ఉంటాయని రైతులకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఉద్యాన పంటలకు సంబంధించిన మొక్కలను ప్రభుత్వం పంపిణీ చేస్తుందని తెలిపారు. మండలంలో ఇప్పటికే రైతులు 110 ఎకరాల్లో పంటలు సాగు చేసినట్లు చెప్పారు. ఇంకా ఎవరైనా పంటలు సాగు చేయదలచిన రైతులు పెద్దారవీడు ఉపాధి హామీ పథకం కార్యాలయంలో అధికారులను సంప్రదించాలని పీడీ సూచించారు. ఆయన వెంట ఏపీఓ సాంబశివుడు, ఈసీ మంత్రునాయక్, టీఏలు ఎస్. నాగార్జునరెడ్డి, హరికృష్ణ, రైతులు ఉన్నారు.

జగనన్న గృహాలను త్వరగా పూర్తి చేయాలి

పుల్లలచెరువు: గ్రామాల్లో నిర్మిస్తున్న జగనన్న గృహాలను త్వరగా పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి సాయికుమార్ అన్నారు. శుక్రవారం హౌసింగ్ డే సందర్భంగా ఆయన మండలంలోని ఐటీ వరం గ్రామంలో నిర్మిస్తున్న జగనన్న గృహాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు నిర్మిస్తున్న గృహాలను త్వరగా పూర్తి చేయాలని, లబ్ధిదారులకు బిల్లులు కూడా సకాలంలో చెల్లిస్తామని, లబ్ధిదారులు ఈ విషయం గమనించి త్వరగా పూర్తి చేయాలన్నారు. సచివాలయం సిబ్బంది కూడా జగనన్న గృహాలను తనిఖీ చేస్తూ వారికి సలహాలు సూచనలు ఇవ్వాలని సూచించారు. ఈయన వెంట ఎంపీపీ లాజర్, ఎంపీడీవో మరియదాసు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీలో ఎస్‌బీఎస్‌ఆర్‌ఎం విద్యార్థుల సత్తా


కృష్ణారెడ్డి


శివపార్వతి


షేక్ ఆసిన్


కె.గీతిక


ప్రసన్నాంజనేయులు

కొమరోలు: స్థానిక ఎస్‌బీఎస్‌ఆర్‌ఎం ఎయిడెడ్ ఉన్నత పాఠశాల షేక్ ఆసిన్ శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ, కె.గీతిక ఒంగోలు ట్రిపుల్ ఐటీ కళాశాలలో సీటు సాధించినట్లు కరస్పాండెంట్ నారాయణరెడ్డి తెలిపారు. విద్యార్థినులను ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి, రేవతి, సిబ్బంది అభినందించారు.

ముండ్లమూరు: మండల కేంద్రమైన ముండ్లమూరు ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు టి.శివపార్వతి, వైవీ కృష్ణారెడ్డి ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో సీట్లు సాధించినట్లు ప్రిన్సిపాల్ కె.పూర్ణచంద్రరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ అభినందించారు.

➤ తాళ్లూరు ఏబీసీ హైస్కూల్ విద్యార్థి ముప్పనేని ప్రసన్నాంజనేయులు ఒంగోలు ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు హెచ్ఎం కె.వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కరస్పాండెంట్ టి.శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

రైతులు ఈ-క్రాప్ నమోదు చేయించుకోవాలి

పుల్లలచెరువు: గ్రామాల్లో ప్రస్తుతం సాగు చేస్తున్న పంటకు ఈ–క్రాప్ నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి నిర్మలాదేవి అన్నారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో మండల వ్యవసాయ సలహా సంఘ సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ తప్పని సరిగా రైతులు వారు చేస్తున్న సాగు పంటకు ఈ–క్రాప్ నమోదు చేసుకోవాలన్నారు. కౌలు రైతులు కూడా కౌలు రైతు కార్డులు తీసుకోవాలన్నారు. ఉద్యానవనశాఖాధికారి ఆదిరెడ్డి మాట్లాడుతూ టమోటా, బత్తాయి, నిమ్మ, పూల తోటలకు 40 శాతం రాయితీని ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. సమావేశంలో రైతు సంఘ నాయకుడు జానకి రఘు, రైతులు పాల్గొన్నారు.